క్లుప్తంగా

రెవెన్యూ ఉద్యోగికి ఎంపీ అభినందన

ఖమ్మంవన్‌టౌన్: రెవెన్యూ శాఖకు చెందిన పిట్ల గురు దీపక్‌రాజ్ అంతర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాచాటి బంగారు పతకం గెలుచుకోగా సోమవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆయనను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్లాటర్ హౌస్ స్థలం పరిశీలన

రఘునాథపాలెం: ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలో శుభ్రతతో కూడిన మాంసం వినియోగాన్ని ప్రోత్సహించేందుకు మండలంలోని వి వెంకటాయపాలెంలో నూతన స్లాటర్ హౌస్ నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యాన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఈ వధశాలను ఆధునిక సదుపాయాలతో నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు.

చర్యలు తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: పీఎంఎల్‌ఏ–2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి.లక్ష్మారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చిన నేపథ్యాన జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

నేలకొండపల్లి: నేలకొండపల్లి తహసీల్దార్‌గా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ మానిక్‌రావ్‌ను కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం విదితమే. అదే కలెక్టరేట్‌లో ధరణి విభాగంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న వెంకటేశ్వర్లును ఇక్కడకు బదిలీపై వచ్చారు. అయితే డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఆలస్యం మధుసూదన్‌రావు, బి.రవి, రియల్టర్ల సంఘం నాయకులు గుండా బ్రహ్మం, జోగుపర్తి శ్రీనివాసరావు, అనంతు శేషగిరి, చిట్టింశెట్టి వెంకటేష్, షేంషేర్, గోవింద్ తదితరులు ఆయనను సన్మానించారు.

నేడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లి శ్రీ వేంకటేశ్వర గోశాలలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి నేడు (మంగళవారం) పంచామృతం, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకుడు ఆరుట్ల శ్రీనివాసచార్యులు తెలిపారు. పూజకు ఎలాంటి రుసుము ఉండదని, భక్తులు సంప్రదాయ దుస్తులతో హాజరుకావాలని గోశాల అభివృద్ధి కమిటీ పేర్కొంది.

నగరంలో సినిమాలు

తిరుమల	గుడ్ బ్యాడ్ అగ్లీ
వినోద	మ్యాడ్ స్క్వేర్
సాయిరాం	జాట్
ఆదిత్య	అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి రాబిన్ హుడ్
శ్రీనివాస	జాక్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	20	పాలకూర	4
పచ్చిమిర్చి	48		20
కాకర	48	చుక్కకూర	4
బీట్‌రూట్	26		20
బీర	60	తోటకూర	4
దొండ	16		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	30		20
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

అస్తమించని మేధా సూర్యుడు అంబేడ్కర్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి, భారత రాజ్యాంగ రూపశిల్పి, గొప్ప సంఘ సంస్కర్త, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. పలు చోట్ల ఆయన విగ్రహాలను ఆవిష్కరించి త్యాగనిరతిని, దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన మార్గం నేటి సమాజానికి దిక్సూచి అన్నారు. పండ్లు, బ్రెడ్, మజ్జిగ పాకెట్లు, నోట్ పుస్తకాల పంపిణీ, అన్నదానాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: కొత్త బస్టాండ్‌లో డిప్యూటీ ఆర్‌ఎం, డీఎం, అధికారులు, ఉద్యోగుల నివాళి



ఖమ్మం సహకారనగర్: సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి



ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ బాలుర బీ వసతిగృహంలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి, రాయల, పువ్వాళ్ల, కాంగ్రెస్ నేతలు



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో నివాళులర్పిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య, అధికారులు, ఉద్యోగులు



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ కార్యాలయంలో..



ఖమ్మంక్రైం: రవాణా శాఖ కార్యాలయంలో..



ఖమ్మంగాంధీచౌక్: నివాళులర్పిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు



ఖమ్మంగాంధీచౌక్: నివాళులర్పిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగులు



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో..



ఖమ్మం సహకారనగర్: టీజీఓ కార్యాలయంలో..



ఖమ్మంరూరల్: పంచాయతీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది, నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: గాంధీ పార్క్‌లో నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు



రఘునాథపాలెం: కామంచికల్ గ్రామంలో నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



తిరుమలాయపాలెంలో నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు



కామేపల్లి: పింజరమడుగులో విగ్రహావిష్కరణ చేస్తున్న కాంగ్రెస్ నేతలు



ఖమ్మం సహకారనగర్: బాలికల జూనియర్ కళాశాలలో నోట్ పుస్తకాల పంపిణీ చేస్తున్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ బాధ్యులు



ఖమ్మంవైద్యవిభాగం: పెద్దాస్పత్రిలో పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న శ్రీనిధి ఆస్పత్రి సిబ్బంది



ఖమ్మంలీగల్: బార్ అసోసియేషన్ హాల్‌లో ..



ఖమ్మంవన్‌టౌన్: జిల్లా అటవీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీఎఫ్‌ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్



ఖమ్మంగాంధీచౌక్: మెఫీ మానసిక వికలాంగుల కేంద్రానికి వాటర్ కూలర్, కుర్చీలు, బియ్యం అందిస్తున్న యూనియన్ బ్యాంకు ఉద్యోగులు



కూసుమంచిలో నాయకుల నివాళి



ఖమ్మం సహకారనగర్: టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో..



నేలకొండపల్లి: కోరట్లగూడెంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

భూనిర్వాసితులతో కలిసి ఆందోళనలు..



మున్నేరు సమీపంలో మార్కింగ్ చేసిన ఇంటిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరాన్ని మున్నేరు వరద ముంపు నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్‌కు సంబంధించిన నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, లేనిపక్షంలో నిర్వాసితులతో ఆందోళన చేపడతామని సీపీఎం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం మున్నేరు వాల్ నిర్వాసితుల సమావేశం కాల్వొడ్డులోని చిర్రవూరి కాలనీలో నిర్వహించగా.. వారు మాట్లాడారు. ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నగరంలోనే ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిర్వాసితులకు భూమి ఇవ్వడానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం వద్ద రైతుల భూములు లాక్కుంటే సహించేది లేదని హెచ్చరించారు. తీగల వంతెన కోసం నష్టపోతున్న 100 కుటుంబాలకు తగినన న్యాయం చేయాలన్నారు. దీనిలో భాగంగా మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని, కలెక్టర్ సమాధానం ఆధారంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ త్రీటౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, వజేనేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, ఎస్కె.ఖాసిం, టి.రంగారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని మధ్య గేట్ దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని త్రీటౌన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన బీజేపీ తమిళనాడు, కర్ణాటక సహ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతి అందించిన వారిలో కాళ్ల పాపారావు, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్నికృష్ణారావుతో పాటు సన్నె ఉదయప్రతాప్, నెల్లూరి కోటేశ్వరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఖమ్మంమయూరిసెంటర్: దాదాపు 45 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రుడి మరణం ఆ స్నేహితులను కదిలించింది. కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండగా.. చికిత్స చేయించలేని అసహాయతతో కుంగి గుండెపోటుతో మరణించగా.. ఆయన స్నేహితులు ఆ కుటుంబానికి తమకు తోచిన సాయం అందించి మిత్రధర్మాన్ని పాటించారు. వివరాలిలా ఉన్నాయి. 1975–80 మధ్య కాలంలో కూసుమంచి మండలం మల్లేపల్లి పాఠశాలలో చదువుకున్న మిత్రబృందంలోని రుద్రగాని శంకర్‌రావు ఖమ్మంలో నివాసం ఉన్నారు. ఇతడికున్న ఇద్దరి కుమారులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఇటీవల పెద్ద కుమారుడు అనారోగ్యానికి గురికాగ బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఇది ఖరీదైన వ్యవహారం కావడంతో మనస్థాపానికి గురైన తండ్రి ఈనెల 4న గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మిత్రబృందం వెంటనే స్పందించి రూ.2 లక్షల సహాయాన్ని అందించారు. సాయం అందించిన వారిలో పెరకసింగారం గ్రామానికి చెందిన కె.మల్లారెడ్డి, దామళ్ల వీరభద్రం, ఆర్.రమాదేవి, జవ్వాజి నారాయణప్రసాద్, గుండా పద్మావతి, బి.రామ్మోహన్‌రావు, వందనపు శ్రీనివాసరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు రుద్రగాని ఉపేందర్, కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, రంగారెడ్డి జిల్లా మెప్మా అధికారిణి బైరు మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌రావు చిత్రపటం వద్ద మిత్రులు

అనాథశవానికి అంత్యక్రియలు

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలో ఇటీవల ధంసలాపురం గేట్ ఖమ్మం రైల్వేస్టేషన్ మధ్యలో గుర్తు తెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు ఢీకొని మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని రైల్వే పోలీసుల ఆధ్వర్యాన పెద్దాస్పత్రి మార్చురీలో భద్రపరచగా.. ఇప్పటివరకు ఎవరూ రాకపోవడంతో అనాథ శవంగా గుర్తించి సోమవారం అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. పోలీసులు, వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠ ధామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాదశక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు

ఖమ్మంమయూరిసెంటర్: మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే జార్జిరెడ్డికి విద్యార్థులు అర్పించే నివాళి అని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా సంస్థల్లో మత బావ జాలానికి, కల్లోలాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పృథ్వి, కార్తీక్, చంద్రశేఖర్, నాసిర్, ప్రణవ్, లక్ష్మణ్, నరేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'రెజొనెన్స్ ఇన్ఫో'లో గ్రాడ్యుయేషన్ డే

ఖమ్మం సహకారనగర్: నగరంలోని వీడీవోస్ కాలనీ రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమ, కె.శ్రీధర్‌రావులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరరావు డైరెక్టర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సభ విజయవంతానికి వాల్‌రైటింగ్

ఖమ్మంఅర్బన్: ఈనెల 27న జరిగే చలో వరంగల్ బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ నగరంలోని 6వ డివిజన్‌లో గోడపై వాల్ రైటింగ్ రాసి సోమవారం కార్యక్రమాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీరా వీరునాయక్, ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సంఘం చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, పగడాల నాగరాజు, గొల్లపూడి రాంప్రసాద్, ఖానాపురం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాల్ రైటింగ్‌ను ప్రారంభిస్తున్న అజయ్‌కుమార్

దాతల ఔదార్యం

● **వృద్ధాశ్రమంలో దుస్తులు, నిత్యావసర సరుకుల పంపిణీ..**



దుస్తులు, నిత్యావసరాలు అందిస్తున్న ఎండీ

ఖమ్మంఅర్బన్: వీవీసీ గ్రూప్ వ్యవస్థాపకుడు వంకాయలపాటి వీరయ్యచౌదరి వర్ధంతిని పురస్కరించుకుని వీవీసీ ట్రస్ట్ ఆధ్వర్యాన సోమవారం బోనకల్ రోడ్డులోని ముస్తఫానగర్ శ్రీ దుర్గాభవానీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, నెలకు సరిపడా కిరాణా సరుకులు అందించారు. అలాగే వైరా రోడ్డులోని వీవీసీ కాంప్లెక్స్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. వీవీసీ గ్రూప్స్ ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. పేద నిరుద్యోగుల కోసం ముస్తఫానగర్‌లో ప్రారంభించిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఉచిత భోజనం, హాస్టల్ వసతితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి సర్టిఫికెట్లు అందించబడుతుందన్నారు. ఆసక్తి గల వారు తెలంగాణలోని తమ సమీప వీవీసీ షోరూంలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్‌పర్సన్ ద్రౌపతి, డైరెక్టర్లు వీరేన్ చౌదరి, విక్రమాదిత్య చౌదరి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

● **పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం..**

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం యూనిఫాం పంపిణీ చేశారు. మహిళ కార్మికులకు చీరలు, పురుషులకు డ్రెస్ మెటీరియల్‌తో పాటు కొబ్బరినూనె డబ్బా, సబ్బులు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, టీఎంసీ సుజాత, శానిటేషన్ సూపర్‌వైజర్ సాంబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

● **మెకానిక్ కూతురికి పెళ్లి కానుక**

ఖమ్మంఅర్బన్: నగరానికి చెందిన టూ వీలర్ మెకానిక్ నారపోగు రవి కూతురు భార్గవి పెళ్లి కానుకగా మెకానిక్‌ల యూనియన్ తరఫున రూ.10వేల చెక్కును జిల్లా అధ్యక్షుడు వంగాల కొండలరావు అందజేశారు. సభ్యత్వం ఉన్న మెకానిక్‌లకు యూనియన్ తోడుగా ఉంటుందన్నారు. బ్రహ్మం, మురళి, బుల్లెట్ అన్వర్, నాగేశ్వరరావు, నాగరాజు, మీరా, నరేష్, అబ్బాస్, సుభాని, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతీ దరఖాస్తును కార్యాలయంలో ఇవ్వాలి

నేలకొండపల్లి: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, పంచాయతీ కార్యదర్శులు బైరం దినేష్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 కల్లా సమర్పించాలి..

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 2,984 దరఖాస్తులు చేయగా, కార్యాలయానికి 1994 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మిగిలిన వారంతా ఈనెల16 సాయంత్రం వరకు సమర్పించాలని పేర్కొన్నారు.